

**బిఆర్ఎస్‌కు అధిక సీట్లు రావాలి**

3 లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 25 ఏప్రిల్, 2024 | పేజీలు : 5

## భవిష్యత్తులో కోమటిరెడ్డికి సిఎం అర్హత : ఉత్తమ్

**సిఎం పదవిపై ఆశలేదు : మంత్రి కోమటిరెడ్డి**
**నల్లగొండలో రఘువీర్ నామినేషన్ ర్యాలీ**
**హాజరైన పల్లా వెంకటరెడ్డి, జూలకంటి**



మెయిన్‌లో...



## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్**

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కౌలు రైతులు అధైర్య పడవద్దని ఐరిష్‌తో సంబంధం లేకుండా రైతుకు వచ్చిన ఒటిపిని కౌలు రైతులకు తెలియజేయాలని, ఒటిపి అప్ లోడ్ చేయడంతో కౌలు రైతుల ఖాతాలో మూడు రోజుల్లో డబ్బులు జమ అవుతాయని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం సూర్యాపేట రూరల్ మండలం బాలెంల ధాన్యం కొనుగోలు కేంద్రం, పిల్లలమర్రి మిల్లును తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వసతులను తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డిని అడిగి తెసులుకున్నారు. కేంద్రంలో గన్నిబ్యాగులు సరిగ్గా లేవని ధాన్యం నింపే క్రమంలో కిందకు కారుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకరాగా వెంటనే పౌసరఫరాల అధికారులతో మాట్లాడి అన్ని కేంద్రాలకు మంచి గన్నిబ్యాగులను అందించాలని ఆదేశించారు. నూతనకల్, జాజిరెడ్డిగూడెంలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌ను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన రోజునే మిల్లులకు తరలించాలన్నారు. ఇప్పటి వరకు 1, 09, 256 ఎంటిఎస్ ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అనంతరం పిల్లలమర్రి గ్రామం సమీపంలోని నాగార్జున ఫర్ బాయిల్డ్ ఇండస్ట్రీస్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. మిల్లులో దిగుమతి అవుతున్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఏపిఎం వెంకన్న, పుష్పలత, శ్రీధర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**అడిషనల్ కలెక్టర్ టి. పూర్ణచంద్ర**

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** పార్లమెంటు ఎన్నికలలో ఎటువంటి తప్పిదాలకు చోటు ఇవ్వకుండా, సిబ్బంది పకడ్బందీగా విధులను నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ ఆర్ ఓ టి. పూర్ణచంద్ర అన్నారు. బుధవారం మండలం కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో నకిరేకల్ సెగ్మెంట్ చే నకిరేకల్ కాన్సెన్సీలోని ఆరు మండలాల తహసిల్దార్లు, సెక్టర్ ఆఫీసర్లతో రాబోయే లోక్‌సభ ఎన్నికలపై అవగాహన సదస్సుని ర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర మాట్లాడుతూ సెగ్మెంట్‌లో విధులలో భాగంగా ఏఆర్ఓ, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సెక్టార్ ఆఫీసులకి తగు సూచనలు, విధుల గురించి తెలియపరచి ఎన్నికలు సజావుగా జరిగేటు వారి బాధ్యతల్ని నిర్వహించాలని ఆదేశించారు. వారి విధులు చాలా కీలకమని అందుకని ప్రతిదీ చాలా జాగ్రత్తగా పరిశీలించి వారి విధులను నిర్వహించాలన్నారు. అనంతరం ఈవిఎంలపై కూడా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఇద్దరు మాస్టర్ ట్రైనర్స్‌చే అందరూ అధికారులకి ఎన్నికల సంబంధించిన పి పి టి ద్వారా సదస్సు నిర్వహించారు.



## సహాయ రిటర్నింగ్ అధికారులు దృష్టి సారించాలి

**కలెక్టర్ దాసరి హరిచందన**

**ప్రజాపక్షం/నల్లగొండ :** పోస్టల్ బ్యాలెట్, సెక్టోరల్ అధికారుల శిక్షణ, అదనపు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయవలసి వస్తే తీసుకోవాల్సిన చర్యలపై సహాయ రిటర్నింగ్ అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో లోకసభ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ చివరి రోజు నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు. అంతకు ముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నామినేషన్లలో భాగంగా చివరి రోజైన బుధవారం ఎక్కువ మొత్తంలో నామినేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు, జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. తరువాయి 4లో

# పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** లోక్ సభ ఎన్నికల నేపద్యంలో జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లపై బిఎస్ఎన్ఎల్, ఎస్ఎన్ఆర్ ఏజెన్సీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని 1201 పోలింగ్ కేంద్రాల్లో లోపల వెబ్ క్యాస్టింగ్, 187 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో లోబల, బయట భాగంలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వెబ్ క్యాస్టింగ్ పనులు నిర్ధేశించిన సమయానికి ఎక్కడ ఇబ్బందులు లేకుండా పటిష్టంగా చేపట్టాలన్నారు. అన్ని కేంద్రాల్లో వెబ్ కెమెరాల పర్యవేక్షణకు బిఎల్‌వో, జిపి కార్యదర్శులకు విధులు కేటాయించాలన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా వెబ్ క్యాస్టింగ్ సిబ్బందికి ఐడి కార్డులు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, నోడల్ అధికారి డిపివో సురేష్ కుమార్, విఎస్ఎన్ఎల్ డిఈ రవి ప్రసాద్, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, ఎస్ఎన్ఆర్ ఏజెన్సీ మహేందర్, ఈడిఎం గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల కండ్లలో వెలుగులు నింపడమే లక్ష్యం




**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** కంటి చూపు కోల్పోయిన పేదల కండ్లలో వెలుగులు నింపడమే తన లక్ష్యమని ప్రముఖ నేత్ర వైద్యులు ఆళ్ల రామశేషయ్య అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకోని బుధవారం 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారికి దుస్తులు, మందులు, కళ్లద్దాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వరకు 7వేలకు పైగా కంటి ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో హనుమంతరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మహత్యలు పరిష్కారం కాదు

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ అయ్యానని మనస్థాపంతో ఇద్దరు అమ్మాయిలు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మెదక్, మంచిర్యాల జిల్లాకు చెందిన ఇద్దరు బాలికలు ఉత్తీర్ణత సాధించినందుకు ఆత్మహత్య యావత్ విద్యార్థి లోకాన్ని కలిచి వేసిందన్నారు. ఆత్మహత్యలే సమస్యకు పరిష్కారం కాదని సూచించారు. ఫెయిల్ అయితే సప్లమెంటరీ రాసుకోని ఉత్తీర్ణత సాధించవచ్చన్నారు. జీవితం ఎంతో విలువైందని చిన్న సమస్యను పెద్దగా చూడవద్దన్నారు.

## జమియాత్ ఉలేమా ఎ హింద్ మండల అధ్యక్షుడి నియామకం

**ప్రజాపక్షం/కొండమల్లే-పల్లి :** మండల కేంద్రానికి చెందిన ముస్లీం మత పెద్ద మౌలానా నజీర్ ఖాస్మి జమియాత్ ఉలేమా ఎ హింద్ మండల అధ్యక్షుడిగా ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ ముస్లీంలను సామాజిక విద్య, వైద్య, ఆర్థిక, సామాజిక రంగాలలో చైతన్యవంతం చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు. తన పై నమ్మకం ఉంచి జమియాత్ ఉలేమా ఎ హింద్ కు మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని భువనగిరి లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య, ఎంఎల్ఏలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేల్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారి హనుమంత్ కె.జండగేకు అందజేసారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద విలేఖరులతో మాట్లాడారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీర్వాదం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ప్రజల దీవెనలతో నామినేషన్ వేశానని అన్నారు. యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా ఆగస్టు 15 వరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసారు. అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఎంఎల్ఏ లతో మమేకమై వెన్నుదన్నుగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తానని తప్పకుండా ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సమ్యుయల్, మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్, నాయకులు బీసుకుంట్ల సత్యనారాయణ, తొర్రి సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు నగదు కాజేసి ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పెట్టిన క్యాషియర్

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకులో క్యాషియర్ గా పని చేస్తున్న కాలేరు అనిల్ కుమార్ ఈనెల 16న విధులకు హాజరు కాకుండా ఉండడంతో అనుమానం రావడంతో బ్రాంచ్ మేనేజర్ జి మౌనిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు ఆమె బ్యాంకులో ఉండాల్సిన నగదు 15 లక్షల 50 వేలు కొరత ఉందని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం వలిగొండ ఎస్సై డి మహేందర్ ఐపిసి సెక్షన్లు 420,406,409 కింద కేసు నమోదు చేసుకొని విచారణ అనంతరం బుధవారం రామన్నపేట న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు. విచారణలో బ్యాంక్ క్యాషియర్ మొత్తం 37,63,000 అక్షరాల ముప్పై ఏడు లక్షల అరవై మూడు వెలు ఆన్లైన్ బెట్టింగ్ లో పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు.



## చెక్‌డ్యాంను నిర్మించండి

**ప్రజాపక్షం/చండూరు :** చండూరు పట్టణంలో ఉన్న చింతల ఆంజనేయ స్వామి దేవాలయంకు వెళ్లే దారిలో ఉన్న కాలువకు చెక్ డ్యాం ను నిర్మించాలని రైతు భూతరాజు పాండు అన్నారు. చెక్ డ్యాం ద్వార నీటిని మళ్లిస్తే వర్షా కాలంలో వచ్చే వాన నీరు పక్కనే ఉన్న పులైకుంట చెరువు లోకి నీరు వచ్చి భూగర్భ జలాలను నిల్వ చేసుకోవచ్చునని అన్నారు. కొందరు భూ కబ్జాదారులు కాలువను కబ్జా చేస్తున్నారని దీని పై ఇరిగేషన్ అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. పులై కుంట చెరువు ఆయకట్టు కింద ఉన్న 150 మంది రైతులకు ఈ చెక్ డ్యాం ద్వార లబ్ధి చేకురుతుందని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చెక్ డ్యాం నిర్మాణ పనులను నిర్మించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి ధర్మయ్య, సంఘం శ్రీను, చనగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టాపర్‌గా శాలిగౌరారం విద్యార్థిని



**ప్రజాపక్షం/ శాలిగౌరారం :** శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన దేవరకొండ శ్రీవాణి ఎంపిసి విభాగంలో 992 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. శాలిగౌరారం గ్రామానికి చెందిన దేవరకొండ దేవేంద్రచారి చంద్రకళ దంపతుల రెండవ కుమార్తె అయిన శ్రీవాణి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు వల్లాల మోడల్ స్కూల్ లో, ఇంటర్ నల్లగొండలోని గీతాంజలి జూనియర్ కళాశాలలో చదివింది. ఏడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో తండ్రి చనిపోయినా మొక్కవోని ధైర్యంతో కష్టపడి చదివి ఇంటర్‌లో జిల్లా టాపర్‌గా నిలించింది. ఈ సందర్భంగా శ్రీవాణిని పలువురు అభినందించారు. శ్రీవాణి మాట్లాడుతూ భవిష్యత్తులో సివిల్స్ సాధించడమే తన లక్ష్యమన్నారు.

## 30 వరకు ఆసరా పింఛన్లు పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆసరా ఫించన్లను ఈ నెల 30 వరకు పోస్టాఫీసు ద్వారా పొందాలని ఆసరా ఫించన్‌దారులకు డిఆర్‌డిఓ తెలిపారు. జిల్లాలో వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, చేనేత , కల్లుగీత, ఒంటరి మహిళలు తమ తమ ఫించన్లను నేరుగా వెళ్లి సంబంధించిన పోస్టాఫీసు ద్వారానే పొందాలని మధ్య దళారులను నమ్మొద్దన్నారు. పించన్ పొందుటకు ఎలాంటి సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఫించన్ మొత్తం 16 రూపాయలతో సహా అడిగి తీసుకోవాలన్నారు.

## ఇంటర్ ఫలితాలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో మండల కేంద్రంలోని గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులతో పాటు, శ్రీకాంత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎస్సి బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితియ సంవత్సరంలో ఇ. సరిత ఎంపిసిలో 976, ఎం. షైనీ బైపిసిలో 966, ప్రథమ సంవత్సరంలో ఆర్. ప్రవళికఎంపిసిలో 453, అనిత 453, ఇందూ బైపిసిలో 433, ఎస్సి గురుకుల బాలికల కళాశాలలో ద్వితియ సంవత్సరంలో ఆర్. దివ్య బైపిసిలో 903, ఆర్. మైత్రి ఎంపిసిలో 901, శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో ద్వితియ సంవత్సరంలో ఎస్. శివ 822, కే. మహేశ్వరి బైపిసిలో 801, ప్రథమ సంవత్సరంలో కె. సాయి సిఈసిలో 452, ఆర్. సుసన్న ఎంపిసిలో 443, మారం నేహా 410, కె. అనూష బైపిసిలో 361, బిసి బాలికల గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు జ్యోత్స్నసిఈసిలో 483, హేమలత ఎంపిసిలో 465, పి. శైలజబైపిసిలో 433 మార్కులు సాధించి ప్రతిభను చాటారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయా కళాశాల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు అభినందించారు.

## ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలి



**ప్రజాపక్షం/డిండి :** కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మాచ్చర్‌చూసి వీలైనంత త్వరగా మిల్లులకు తరలించాలని డిటిసిఎస్ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం డిండి మండల కేంద్రంలోని వరి ధాన్యాపు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిటిసిఎస్ శ్రీనివాస్‌గౌడ్, ముక్తార్, హబీబ్, సిఈవో బాల్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## చిన్నారికి అభినందనలు



**ప్రజాపక్షం/చందంపేట :** హైదరాబాద్‌లో జరిగిన జై జవాన్ జై కిసాన్ కళాకర్ ఆర్గనైజేషన్ కల్చరల్ ఫెస్ట్ ఆధ్వర్యంలో సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శనలో రెండు తెలుగు రాష్ట్రాల చిన్నారుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన బందెల చెన్నకేశవులు కుమార్తె హిమవర్ష భరత నాట్యం లో ఉత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది. ఈ సందర్భంగా చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డిలు చిన్నారిని అభినందించారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల టర్మినేషన్ విధానాన్ని ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/గుండాల :** తెలంగాణ సమగ్ర శిక్ష విద్యాశాఖలో గత దశాబ్ద కాలంగా చక్కటి సేవలు అందిస్తున్న ఉద్యోగులను తెలంగాణ ప్రజా ప్రభుత్వం టెర్మినేషన్ చేయడం ను తీవంగ్రా ఖండిస్తున్నామని సిఆర్‌పి లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం కూడా ఏడాదికి ఒక్కసారి అశాస్త్రీయంగా టెర్మినేట్ చేసే విధానం అవలంభించిన దృష్ట్యా అసలే చాలిచాలని జీతాలు, వెట్టి చాకిరి చేస్తున్న ఉద్యోగులను ప్రస్తుత ప్రభుత్వం టర్మినేషన్ విధానాన్ని కొనసాగించడాన్ని తక్షణమే రద్దు చేయాలని, వారి సేవలను గుర్తించి రెగ్యులరైస్‌చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నెల రోజుల పాటు సమ్మె చేస్తే ఇప్పటికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ ధర్నాకు హాజరై సమస్యలు ప్రజాప్రభుత్వం రాగానే పరిష్కారం చేస్తామని అన్నారు. కానీ ఈ విద్యా సంవత్సరం కూడా పాత విధానాన్ని అనుసరిస్తూ టెర్మినేట్ చేసి తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్షలో పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లను విద్యా సంవత్సరం ప్రారంభించిన తర్వాత కాకుండా ముందుగానే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్‌డి నరేష్, సిఆర్‌పి బసవలింగం, మెసెంజర్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు అధిక సీట్లు రావాలి

ప్రజాపక్షం / మిర్యాలగూడ : రాష్ట్రంలోని దద్దమ్మ ప్రభుత్వం మెడలు వంచాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక సీట్లు గెలిపించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. బుధవారం రాత్రి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో రోడ్డు షో ప్రారంభించి స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తనని జైలుకు పంపుతామని సీఎం, మంత్రులు చెబుతున్నారని, జైలుకు భయపడితే తెలంగాణ సాధించలేకపోయేవారమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీనిఆ కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్ర సీఎం, మంత్రులు తమను, బీఆర్ఎస్‌ను అర్థంపర్థం లేని తిట్లు తిట్టడం తప్ప పనులు చేయడం లేదని ఆరోపించారు. బొంద పెడ్తాం, గోరికడ్తాం, పండబెట్టి తొక్కుతాం అనేవి సీఎం, మంత్రుల భాషనా అని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, మహిళలకు మహాలక్ష్మీ కింద రూ.2,500, నిరుద్యోగ భృతి ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వమని విమర్శించారు. అప్పట్లో బీఆర్ఎస్ ఎంపీలు



మోడి ప్రభుత్వంతో పోరాడి నిధులు సాధించామని, మళ్లీ బీఆర్ఎస్ ఎంపీలు గెలిస్తే తెలంగాణ రాష్ట్ర సమస్యలు పరిష్కారిస్తారని నిధులు సాధిస్తారని ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన సభలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, సంతోష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీందర్‌నాయక్, కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిశోర్, తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు నాగార్జునచారి, రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు సమరానికి నేడే నామినేషన్ చివరి గడువు

ప్రజాపక్షం/నల్లగొండ : నల్లగొండ పార్లమెంటు సమరానికి నామినేషన్ దాఖలు చేసే గడువు నేటితో ముగియనుంది. ఈ నెల 18 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పర్వం ఆరవ రోజుకు 22 మంది అభ్యర్థులు 28 సెట్లు నామినేషన్‌లు దాఖలు చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి తమ నామినేషన్‌ను రాష్ట్ర రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మిర్యాలగూడ ఎంఎల్ఏ బిఎల్ఆర్‌లతో కలిసి నామినేషన్ దాఖలు చేయగా మరో సెట్టు మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తన కుమారుడు రఘువీర్‌రెడ్డి తరుపున నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడి తరుపున మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి నామినేషన్ దాఖలు చేయగా బిజెపి నుంచి శానంపూడి సైదిరెడ్డి తన నామినేషన్ దాఖలు చేయగా నూకల నర్సింహారెడ్డి కూడా బిజెపి నుంచే 2 నామినేషన్ సెట్లను దాఖలు చేశారు. అదే విధంగా



ధర్మసమాజ్ పార్టీ నుండి తలారి రాంబాబు, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి విరిగినేని అంజయ్య, తెలంగాణ సకల జనుల పార్టీ నుంచి నందిపాటి జానయ్య, నేషనల్ పీపుల్స్ పార్టీ అభ్యర్థి చిలుక రాంబాబు, స్వతంత్ర అభ్యర్థులు శిరసాల శ్రీనయ్య, అఖిల్ సంపంగి, పాలకూరి రమాదేవి, పాలకూరి రవి, గోలి సైదులు, పోతుల యాదగిరి, పోతుల ప్రార్థన, కుందారపు శ్రీకాంత్, గంగిరెడ్డి కోటిరెడ్డి, నూనె సురేష్, షేక్ ఉస్మాన్ బాబా, ధరావత్ మోతిలాల్, అంజనపల్లి రవిలు పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు నామినేషన్ పత్రాలను అందజేశారు.

## వాల్మీకి బోయలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గుజ్జుల మునయ్యను బోయ హక్కుల పోరాట సమితి(బిహెచ్‌పిఎస్) రాష్ట్ర కార్యదర్శిగా మరియు భూపని పెద్దులును జిల్లా ప్రధానకార్యదర్శిగా, బోయిని శ్రీను, భూపని నరేష్‌లను జిల్లా కమిటి సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర కమిటి తీర్మానించి ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు మీనగ గోపి బోయ వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని రచించి ప్రపంచానికి కుటుంబవ్యవస్థను పరిచయం చేసిన వాల్మీకి వారసులుగా వాల్మీకిబోయల హక్కుల సాధనకై పోరాడుతూ వాల్మీకి బోయల ఎస్‌టి రిజర్వేషన్ పునరుద్ధరణ ఉద్యమంలో తమవంతు పాత్ర నిర్వహిస్తూ సంఘ సంస్థాగత బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు. అదేవిధంగా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చి వాల్మీకి బోయలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బోయల అభివృద్ధికి పాటుపడాలని డిమాండ్ చేశారు. తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బిహెచ్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 2 రోజుల్లో రాజకీయ భవిష్యత్తు నిర్ణయిస్తాం

ప్రజాపక్షం / మిర్యాలగూడ : రెండు రోజుల్లో రాజకీయ భవిష్యత్తును నిర్ణయిస్తామని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. బుధవారం స్థానిక నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మిర్యాలగూడ రోడ్‌షో పర్యటన విషయంపై తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. బీఆర్ఎస్ అగ్రనేతలు తమకు సమాచారం అందించకపోవడంతో రోడ్ షోకు దూరంగా ఉన్నామన్నారు. తన అనుచరులతో కలిసి త్వరలోనే రాజకీయ భవిష్యత్తును వెల్లడిస్తానన్నారు. తన కుటుంబం 50 ఏండ్ల పాటు కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉందని కొన్ని కారణాల రిత్యా గతంలో బీఆర్ఎస్ పార్టీలో చేరానని తెలిపారు. అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరే విషయంపై అసత్య ప్రచారం జరుగుతుందని, తనకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో ఎలాంటి విభేదాలు లేవన్నారు. రాజకీయ భేదాలు తప్పా ఇంకా ఏం లేవన్నారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, కౌన్సిలర్లు ఉదయ్‌భాస్కర్, మలగం రమేష్, రమేష్, నాయకులు ఖాదర్, పత్తిపాటి నవాబ్, అమృతం సత్యం, చీదళ్ల శ్రీను, గోవిందరెడ్డి, సైదిరెడ్డి, ఉబ్బపల్లి కాశయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో మే 1తేదీ నుండి మే 31 వరకు 14 సంవత్సరాల బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్ బాల్‌తో పాటు ఇతర క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి కె జగదీశ్వర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును ఈనెల 27తేదీ వరకు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9490023949ను సంప్రదించాలన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గౌతమి ప్రభంజనం



ప్రజాపక్షం/నల్లగొండ : ఇంటర్ ఫలితాలు ఏ విద్యా సంవత్సరంలో ప్రకటించినా నల్లగొండ జిల్లా కేంద్రంలోని గౌతమి కళాశాల రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతియేటా ప్రభంజనం సృష్టించి జిల్లాకే వన్నె తెస్తుంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను జి.నమ్రత, షేక్ అఫిన్‌లు 992 మార్కులు, అబ్దుల్ రెహామాన్, ఎన్.సరస్వతి 990 మార్కులు, బైపిసి విభాగంలో యాస్మిన్, సిహెచ్ లక్ష్మీ ప్రసన్న, మహమ్మద్ ఉజైర్ 983 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 740 మార్కులకు గాను గోపిచంద్, బి.అఖిల్, యమున, విశ్వనాథుల హేమచందర్ 468, ఎల్.శ్రవణ్య, ఆర్. సింధు, టి.కావ్య, అలీషామెహరిన్, బి.ఆకాష్, నాగరాజులు 467 మార్కులు సాధించగా, బైపిసిలో యాన తితిక్ష, పూజ 437, మలీహతస్నిమ్ 336, భూమిక 335 మార్కులతో విజయం సాధించారు. కళాశాలలో నిర్వహించిన పరీక్షల అధ్యాపకుల శిక్షణ వలన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ కాసర్ల వెంకటరెడ్డి, చల్లా వెంకటరమణ, కొమ్మిడిరెడ్డి రఘుపాల్‌రెడ్డి, పుట్ట వెంకటరమణారెడ్డిలు అన్నారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## కొనసాగుతున్న తిరుకల్యాణ మహోత్సవాలు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి ఆలయం నందు అధ్యయన తిరుకళ్యాణ మహోత్సవములు బుధవారం ఆరవరోజుకు చేరుకున్నాయి.మహోత్సవములలో భాగంగా స్వామివారికి సేవాకాలము, ఆరగింపు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తిరుకళ్యాణ మహోత్సవములలో భాగంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణరావు, యజ్ఞాచార్యులు, ముడుంబై పవన్‌కుమారచార్యులు, శ్రీనివాసచార్యులు, మధుసూధనచార్యులు, జనార్ధనచార్యులు, లక్ష్మీ నాధచార్యులు, వినోద్‌కుమారచార్యులు, శ్రీవత్సవచార్యులు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారచార్యులు, మనోహర చార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, నరసింహారావు, గురవయ్య, బత్తిని వీరబాబు, పార్థసారథియిన గంగయ్య, వేముల నరసింహారావు, మేరిగ కవిత, ఆలయ సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

## 60 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల

ప్రజాపక్షం/నడిగూడెం : ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 51 మందికి గాను 22 మంది పాస్ కాగా 43 శాతం ఉత్తీర్ణత, మొదటి సంవత్సరంలో 36 మంది విద్యార్థులకు ఐదుగురు విద్యార్థులు పాస్ అయినారని కళాశాల ప్రిన్సిపల్ మన్నె సోమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి విద్యా కోర్సుల విభాగంలో ద్వితీయ సంవత్సరంలో 79 మంది విద్యార్థులకు గాను 57 మంది విద్యార్థులు పాస్ అయి 72.15శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఒకేషనల్ మొదటి సంవత్సరంలో 85 మంది విద్యార్థులకు 58 విద్యార్థులు ఉత్తీర్ణులై 68.2 ఉత్తీర్ణత శాతం సాధించారన్నారు. జనరల్, ఒకేషనల్ విభాగంలో ద్వితీయ సంవత్సరంలో 60 శాతం ఉత్తీర్ణత కళాశాలలో నమోదు అయిందన్నారు.

## శ్రీవిద్యకవిత కళాశాలల విద్యార్థుల రాష్ట్రస్థాయి ర్యాంకులు

ప్రజాపక్షం/కోదాడ : ఇంటర్మీడియట్ బోర్డు బుధవారంప్రకటించిన జూనియర్ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో పట్టణానికి చెందిన శ్రీవిద్య కవిత కళాశాలల విద్యార్థులు ర్యాంకుల పంట పండించారు. ఎంపిసి విభాగంలో చెన్నా కావ్య 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించింది.ఎలమర్తి శ్రీహర్షిని,గంగుల వెంకటేష్ 466 మార్కులతో రాష్ట్రస్థాయి తృతీయ ర్యాంకు సాధించారు.కారంశెట్టి సాయి చరణ్ ,మద్దిశెట్టి గాయత్రి 465 మార్కులతో రాష్ట్రస్థాయిలో నాల్గవ ర్యాంకు సాధించారు.బైపిసి విభాగంలో కుంభజడ సౌమ్య 440 మార్కులకు గాను 433 మార్కులు సాధించడం జరిగింది.

## శ్రీవాణి విద్యార్థుల విజయదుందుభి

ప్రజాపక్షం/నేరేడుచర్ల : ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో శ్రీవాణి పాఠశాల పూర్వ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి శ్రీవాణి పాఠశాల కీర్తి పతాకాన్ని రాష్ట్రస్థాయిలో ఇనుమడింప చేశారని పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో తాళ్ల కీర్తన 467 మార్కులు సాధించిన రాష్ట్ర ద్వితీయ ర్యాంకు, కంబాలపల్లి శ్రీనీత,ఏ.యశ్వంత్‌రెడ్డి, ఆర్.ఉదయ్‌లు 466 మార్కులు, బి. పూజిత, పి. మహితలు 464 మార్కులు, జి.యశ్వంత్ 462, తబుస్సుమ్ 460 మార్కులు, సుమారు 15 మందికి పైగా విద్యార్థులు 450 మార్కులకు పైగా సాధించారని, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో పి.శ్రీలేఖ 985, ఎన్.శివాణి 981, షణ్ముకరాజు,బి. హరిణిలు 979 మార్కుల, కె. హర్షిత 976, ఎం. సాత్విక 975, జి.వినోద్ 974 మార్కులతో సుమారు 20 మంది 950కు పైగా మార్కులు సాధించడం పట్ల విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సీతారాంరెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పుర ప్రముఖులు అభినందించారు.

## ఎఎన్ఎం శిక్షణకు కౌన్సిలింగ్ పద్ధతిలో సీట్లు



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ఆరోగ్య కార్యకర్తల శిక్షణ కోసం కౌన్సిలింగ్ పద్ధతిలో సీట్లను కేటాయించినట్లు అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ ఏఎన్ఎం శిక్షణకు కౌన్సిలింగ్ పద్ధతి ద్వారా సీట్ల కేటాయింపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనురాధ, శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ డాక్టర్ పి వెంకటరమణల ఆధ్వర్యంలో నిర్వహించారు. మెరిట్, కౌన్సిలింగ్ పద్ధతిలో సీట్లను కేటాయించినట్లు ఆమె తెలిపారు.

## చేనేత కార్మికుల సంక్షేమన్ని విస్మరించిన బిజెపిని ఓడించండి



**ప్రజాపక్షం/మోత్కూర్ :** చేనేత కార్మికుల సంక్షేమన్ని విస్మరించిన బీజేపీని ఓడించి, నిరంతరం ప్రజల, కార్మికుల పక్షాన పోరాడే ఎండీ జహంగిర్‌ను గెలిపించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు చేనేత కార్మికులకు పిలుపు నిచ్చారు. అయన మోత్కూర్, పద్మశాలి కాలనిలో ఎండీ.జాహంగిర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, పసునూరి నారాయణ, కస్తూరి సంజీవ, లక్ష్మి, విజయ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** ఉపాధి హామీ పథకం ద్వారా పని చేసే కూళీలు అందరికీ పని కల్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎంఎ క్రిష్ణన్ అన్నారు. బుధవారం ఆలేరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వేసవిలో కూళీలకు పనుల కల్పన పై ఆలేరు, మోటకొండూర్ మండలాల ఉద్యోగులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కువ మంది ఉపాధి హామీ పనికి వచ్చే విధంగా చూసి కూళీలకు సగటు వేతనం రూ.300 వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలకు 100 పని దినాలు కల్పించి రూ.30 సంపాదించేలా చూడాలని ప్రతి నెల నాల్గవ శనివారం ఉపాధి కూళీలతో రోజ్‌గార్ దివస్ సమావేశమం నిర్వహించి పని చేస్తున్న సమయంలో వారికి అందుతున్న సౌకర్యాలపై చర్చించాలని చెప్పారు. వేసవి దృష్టా పని ప్రదేశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికంగా ఎండలు ఉండటంతో నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఏపిడి శ్యామల, ఆలేరు, మోటకొండూరు ఎంపిడివోలు సత్యాంజనేయ ప్రసాద్, ఎం.ఇందిరలు, ఎంపిఓలు సలీం, కిషన్‌లు, ఏపిఎలు వెంకటకిషన్, అరుణ, ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌లు, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు పంచాయితీ కార్యదర్శులు, పీల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో రెండు లక్షలతో కట్కూరి రాంగోపాల్ రెడ్డి బొడ్రాయి ప్రతిష్టాపన నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా బుధవారం పూజలు నిర్వహించి బొడ్రాయి ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడిద్దాం



**ప్రజాపక్షం/భువనగిరి :** ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న బిజెపి, బిఆర్ కాంగ్రెస్ అగ్రకుల పార్టీలను బొందపెట్టాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ మహారాజ్ ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం భువనగిరి పార్లమెంటు డిఎస్ అభ్యర్థి కొంగరి లింగస్వామి నామినేషన్ దాఖలు సందర్భంగా భువనగిరి పట్టణంలోని జ్యోతిరావు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రోడ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. పార్లమెంటు వ్యవస్థలను, ప్రభుత్వ వ్యవస్థలను విధ్వంసం చేస్తున్న అగ్రవర్ణ పార్టీలు బిజెపి, బిఆర్ కాంగ్రెస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మూడు పార్టీలు బిసి,ఎస్సి,ఎస్టి ప్రజలను అధికారానికి దూరం చేస్తూ డబ్బు రాజయకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. డబ్బులు, మధ్యం పంచకుండా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిపై గెలిచే దమ్ముందా అని సవాస్ విసిరారు. దేశానికి గుండెకాయలాంటి పార్లమెంటులో అనగారిన వర్గాల తరపున మాట్లాడే ఒక్క పార్టీ అభ్యర్థి కూడా లేదని అన్నారు. దేశంలోని 90 శాతం ప్రజలైన బిసి,ఎస్సి,ఎస్టి ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందాలంటే పార్లమెంటులో కట్టుదిట్టమైన చట్టాలు తీసుకురావాలని, అవి కేవలం ధర్మ సమాజ్ పార్టీ మాత్రమే చేయలగదని పేర్కొన్నారు. విద్య, వైద్యం సామాజ్య ప్రజలకు ఉచితంగా అంధించడం వల్ల వారి ఆర్థిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావచ్చని తెలిపారు. భువనగిరి సమస్యలు పార్లమెంట్ వినిపిస్తా... కొంగరి లింగస్వామి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సమస్యలను పార్లమెంటులో గలమెత్తి వినిపించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ధర్మ సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కొంగరి లింగస్వామి వెల్లడించారు. దేశవ్యాప్తంగా అధికారం కేవలం అగ్రవర్ణాల చేతిలో ఉందని, డబ్బు, మద్యం లాంటి ప్రలోబాలతో ప్రజలను మోసగిస్తున్నారని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తన లాంటి వారిని పార్లమెంటుకు పంపడమే ప్రజాస్వామ్యం యొక్క మూల సూత్రమని తెలిపారు. బిసి,ఎస్సి,ఎస్టి ప్రజలు అర్గవర్ణాల ప్రలోభాలకు లొంగకుండా ఆలోచించి ధర్మ సమాజ్ పార్టీ చెప్పు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

## తల్లిదండ్రులు, దైవాశీస్సులతో నామినేషన్ దాఖలు



**ప్రజాపక్షం/నందికొండ :** తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలకు నామినేషన్ల పర్వం జోరుగా కొనసాగుతున్నది. నామినేషన్ల గడువుకు ఒక్క రోజే ఉండటంతో రాష్ట్రంలో నామినేషన్ల సందడి నెలకొంది. బుధవారం మంచి రోజు కావడంతో నల్లగొండ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా కుందూరు రఘువీర్ నల్లగొండలో నామినేషన్ దాఖలు చేశారు. అయితే జానారెడ్డి రాజకీయ అరంగేట్రం చేసినప్పటి నుండి ఇప్పుడు వీరి కుమారుల వరకు నామినేషన్ వేసే ముందు ప్రతిసారి స్థానిక హిల్ కాలనీ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తున్నది. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి వారి, సతీమణి సుమతి, సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కుటుంబం, నల్లగొండ ఎంపి అభ్యర్థి రఘువీర్ రెడ్డి కుటుంబం ఈ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం రఘువీర్ తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి, వారి దీవెనలు పొంది వెంటనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో, కలసి ర్యాలీగా బయలుదేరి నల్లగొండలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ ప్రక్రియ ఈనెల ఏప్రిల్ 18న ప్రారంభం కాగా, ఈ నెల 25 న నామినేషన్ గడువు ముగియనున్నది. అయితే ఏప్రిల్ 26న నామినేషన్ పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించి, నామినేషన్ ఉపసంహారణ గడువు ఈనెల 29 వరకు కొనసాగుతుంది. పోలింగ్ తేదీ మే 13 కాగా, ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జూన్ 4న చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రటరీ కర్నాటి లింగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ, కౌన్సిలర్లు తిరుమల కొండ మోహన్ రావు,ఈర్ల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు వైన్స్ ప్రసాద్,ఉంగరాల శీను, జంగయ్య, చిన్ని, మద్దుకూరి రాంబాబు, వేణు, మోహన్ రావు జయరాం,విగ్నేష్, విక్రమ్ పాల్గొన్నారు.

## సహాయ రిటర్నింగ్ అధికారులు దృష్టి సారించాలి

**(మొదటి పేజీ తరువాయి)**



పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, చిన్న చిన్న విషయాలలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ,పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండి వివరాలు ఇవ్వాలని, ప్రత్యేకించి 3 గంటలకు, 5 గంటలకు ఇచ్చే వివరాలు పూర్తి కచ్చితమైనవిగా ఉండాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీదేవి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లిలో ఆగిన కెసిఆర్

**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్రలో భాగంగా హైదరాబాదు నుండి మిర్యాలగూడ రోడ్ షోకు బయలుదేరగా మార్గమధ్యలో మాడుగులపల్లి మండల కేంద్రంలోని విడిది హోటల్‌లో కాసేపు ఆగి స్నాక్స్, టీ తీసుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్, జోగినపల్లి సంతోష్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు తథ్యం



**ప్రజాపక్షం/ రామన్నపేట :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు తథ్యమని ఎంపీపీ పూస బాలమణి అన్నారు. ఎన్ఎస్‌యుఐ నుంచి ఎంపీగా టికెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే వీరేశం ఆధ్వర్యంలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బడుగు, బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలంటే రాహుల్‌గాంధీ ప్రధాని కావాలన్నారు.

## కాంగ్రెస్ రోడ్‌షో కార్యక్రమాన్ని విజయవంతం చేయడి

**ప్రజాపక్షం/ రామన్నపేట :** నేడు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్‌షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి బుధవారం కోరారు. ఈ రోడ్‌షోకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరవుతారన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరంలో ఉదయం 7గంటలకు రోడ్‌షో ప్రారంభమై బోగారం, వెల్లంకి, సిరిపురం మీదుగా రామన్నపేటకు చేరుకోని దుబ్బాక చౌరస్తా నుంచి సుభాష్ సెంటర్ వద్దకు 9.30గంటలకు చేరుకుంటారు. ఈ రోడ్‌షోకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/ రామన్నపేట :** పట్టణ కేంద్రానికి చెందిన బరిగెల రమేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పేద కుటుంబానికి చెందిన రమేష్ మరణంతో అతని పిల్లలు అమ్మా నాన్న లేని అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న రామన్నపేట ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త పాల్వంచ హరికిషన్ తనతో పాటు తన చిన్ననాటి మిత్రుల సహకారంతో సేకరించిన రూ.11,500ను బుధవారం రమేష్ కూతురు, కుమారులకు అందించారు. కార్యక్రమంలో బొడ్డు భిక్షం, శ్రీనివాస్, బావండ్ల పల్లి సత్యం, నకిరేకంటి నర్సింహా, తిరుగుడు కృష్ణ, ఆకారపు నరసింహా, పొట్లపల్లి శ్రీధర్, కొత్తమాసు శ్రీను, మిర్యాల ఆనంద్, నరసింహాచారి, గంగయ్య, ఉగ్గె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై గురువారం కార్నర్ మీటింగు నిర్వహిస్తున్నామని ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముందుగా దుర్గమ్మ గుడి నుండి గేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కార్నర్ మీటింగు నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు శాసనసభ్యులు బీర్లా ఐలయ్య, మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ఎజాస్, పిఎసిఎస్ డైరెక్టర్ సాగర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జైనుద్దీన్, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కర్ణాకర్, భాస్కర్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలో పనిచేస్తున్న బాలకార్మికులకు ఒడిశాలోనే పునరావాసం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులోని వివిధ శాఖలు దాడి జరిపి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న మైనర్ బాలబాలికలకు విముక్తి కల్పించి వారి ఒడిషా రాష్ట్రంలోనే పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్ చింతకృష్ణ తెలిపారు. పట్టణానికి చంఎదిన ముత్తినేని కిరణ్, కుర్ర అశోక్‌లు నిర్వహిస్తున్న గూడూరు గ్రామశివారులోని ఇటుక బట్టీలపై ఆర్డీవో జి.శ్రీనివాస్‌రవు, తహసీల్దార్ హరిబాబు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మంజుల, రూరల్ ఎస్‌ఐ నరేష్ తదితర అధికారులు మంగళవారం సాయంత్రం 5గంటలకు ఇటుక బట్టీపై దాడి చేసి రాత్రి 11గంటల వరకు విచారణ జరిపారు. భట్టీల్లో పనిచేస్తున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన 13 మైనర్ బాలలకు విముక్తి కల్పించి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంచారు. వసతి గృహంలో బాలికలను జిల్లా బాలల సంక్షేమ కమిటీ బుధవారం సందర్శించి బాధితులైన బాలికల వివరాలు సేకరించింది. అనంతరం కమిటీ ఛైర్మన్ కృష్ణ, సభ్యులు కొండా వెంకన్న, బి.కిరణ్, వెంకటరమణలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కనీస వేతనం నోచుకోని వెట్టికి గురైన బాలికలను ఒడిషా రాష్ట్రంలోని జిల్లా బాలల సంక్షేమ కమిటీకి అప్పగిస్తారని తెలిపారు. ఇటుక బట్టీల నిర్వాహకులకు ఇద్దరిపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు మేరకు జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారని తెలిపారు. తొలుత ఆర్డీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ హరిబాబు, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ మమత బాలికలను పరామర్శించారు.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 2 నుండి 5 స్టేట్ ర్యాంకులు చిట్యాల మండలానివే

**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మండలానికి చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు రాష్ట స్థాయిలో ఉత్తమమైన స్థానాలను సాధించి రికార్డు సృష్టించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా రాష్ట్ర స్థాయిలో వరుసగా 2, 3, 4, 5 ర్యాంకులు సాధించి మండలానికి ఆదర్శంగా నిలిచారు. మండలం లోని నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న మిర్యాల శ్రీనిధి, ఇరిగదిండ్ల మాన్యతలు, హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన నేరడకు చెందిన వరికుప్పల శివగణేష్, చౌటుప్పల్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన వెలిమినేడుకు చెందిన కొత్త శ్రీజన్‌గౌడ్‌లు రాష్ట్ర స్థాయి 2 నుండి 5 వరుస ర్యాంకులు సాధించి మండల ఖ్యాతిని ఇమిడమింపజేశారు. బుధవారం విడుదల చేసిన ఇంటర్ మీడియట్ ఫలితాలలో మండలానికి చెందిన మిర్యాల శ్రీనిధి రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు, వరికుప్పల శివగణేష్ 3వ ర్యాంకు, శ్రీజన్‌గౌడ్ 4వ ర్యాంకు, ఇరిగదిండ్ల మాన్యత 5వ ర్యాంకు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం శ్రీనిధి హైదరాబాద్‌లోని విఐఐటి జెఈఈ కాలేజ్ లో, శివగణేష్ హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, శ్రీజన్ గౌడ్ హయత్ నగర్‌లోని శ్రీ వశిష్ట కాలేజ్, మాన్యత సూర్యాపేటలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. శ్రీనిధి, శివగణేష్, మాన్యతలు మండలంలోని నేరడ గ్రామానికి చెందిన వారు కావడం విశేషం. వీరు ముగ్గురు 6వ తరగతి వరకు చిట్యాల పట్టణంలోని ఠాగూర్ విద్యాలయంలో విద్యనభ్యసించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను నేరడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గుత్తా రాంమ్మోహన్‌రెడ్డి, ఠాగూర్ స్కూల్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్‌లు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అత్యుత్తమ మార్కులు సాధించిన అరోరా విద్యార్థులు

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో అరోరా జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినట్లు గౌర్రె వెంకట్‌రెడ్డి తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్.శివాని 467 మార్కులు సాధించి రాష్ట్ర,జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. గణేష్ 461, ఉదయ్ 460, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో అప్పల శివాని 990 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అప్రాఏరన్ 983, జ్యోతిర్మయి 978 మార్కులతోపాటు మరో 26 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను ఆయన అభినందించారు.

## ప్రభంజనం సృష్టించిన కెఎల్ఎన్ విద్యార్థులు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో కేఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గత 18 సంవత్సరాలుగా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు పొందుతున్నారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినట్లు కళాశాల కరస్పాండెంట్ బి.కిరణ్‌కుమార్, డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పీఎల్ఎన్.రెడ్డి, హన్మంతరెడ్డి, చైతన్యలు తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. పరీక్ష ఏదైనా విజయమే తమ విద్యార్థుల సొంతమని నిరూపించి రాష్ట్ర స్థాయిలో నెం.1 ర్యాంకులు తీసుకురావడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో నౌషిన్ 467, హాసిత 466, అఫన్ 466, బైపీసీలో అంజుమ్ 435, సమీ కసిఫానూరిన్ 431, సెకండ్ ఇయర్‌లో చరిత 985, పవన్ 982, శ్రవణ్ 981, గీతాంజలి 980, సెకండ్ ఇయర్ బైపీసీలో సంజన 986, సమీర్ 983 మార్కులు సాధించినట్లు తెలిపారు.

## ప్రతిభ చాటిన సెయింట్‌జాన్స్ స్కూల్ పూర్వ విద్యార్థి

వెలువడిన ఇంటర్ ఫలితాల్లో సెయింట్ జాన్స్ స్కూల పూర్వ విద్యార్థి ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తమ పాఠశాలలో పదవ తరగతిలో 10 జీపీఏ సాధించిన పి.లిఖిత ఇంటర్ ఫలితాలోల 989 మార్కులు సాధించడం గర్వకారణమన్నారు.

## నల్లగొండ ప్రథమంలో 14.. ద్వితీయలో 10వ స్థానం

**ప్రజాపక్షం/నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో నల్లగొండ జిల్లా ప్రథమ సంవత్సరంలో 14వ స్థానం, ద్వితీయ సంవత్సరంలో 10వ స్థానంలో ఉంది. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 2,342మందికి గాను 1,136 మంది విద్యార్థులు ఉతీర్ణులయ్యారు. అందులో బాలురు 1,351 మందికి 500 మంది పాస్‌తో 37.01 శాతం, బాలికలు 991 మందికి 636 మంది పాస్‌తో 64.18 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ కోర్సులో బాలురు 5,319 మందికి గాను 2,539 మంది పాస్‌తో 47.73 శాతం, బాలికలు 6,236 మందికి 4,071 మంది పాస్‌తో 65.28 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్ బాలురు 5,390 మందికి గాను 3,330 మంది పాస్‌తో 61.91 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 6,084 మందికి గాను 4,517 మంది 74.28 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ గ్రూపులో 1,198 మందికి గాను 579 మందికి 48.33 శాతం , బాలికలు 969 మందికి 756 మంది పాస్ కాగా 78.02 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను డిఐఈఓ దస్రు నాయక్ అభినందించారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రగతి విద్యార్థులు

**ప్రజాపక్షం/నల్లగొండ :** ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి, రెండవ ర్యాంకు ఫలితాలను ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించి జిల్లాకు పేరుప్రతిష్టలు తీసుకురావడం జరిగిందని కళాశాల ఛైర్మన్ చందా కృష్ణమూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపిసి ప్రథమ సంవత్సరంలో 470 కి గాను యం.అజయ్ కుమార్, వి. మీనాక్షి, మనార్ జైనా 468 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం, బైపిసిలో కె.ఉజ్వల 437, భవ్య, డి.భువనేశ్వరి, అక్షయ, శివాని, సుహానా ఫిర్‌దోస్‌లు 436 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో 1000 మార్కులకు గాను కె. పవన్ కుమార్, ఆర్.మౌనిక 992, సాయి చందన, సిరిచందన 990, వివేకానంద రెడ్డి 989, బైపిసి విభాగంలో అశ్రిత 987, విష్ణుకుమార్‌రెడ్డి 986, సి.వైష్ణవి 984 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ ఎ.నరేందర్‌బాబు, శశిధర్‌రావు, చందా శ్రీనివాస్, పైళ్ల రమేష్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

## ఆర్పి ఆర్పి విద్యార్థుల విజయ కేతనం

**ప్రజాపక్షం/డిండి:** ఆర్పి ఆర్పి డిండి గురుకుల కళాశాల విద్యార్థులు బుధవారం విడుదల చేఇన ఇంటర్ మిడియట్ ఫలితాల్లో విజయ కేతనం ఎగరవేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంత్సరంలో ఎంపిసి విభాగంలో బి. మానస 463, సిహెచ్. శ్రీవాణి 457, బైపిసి విభాగంలో బి. శృతి 436, ఎం. మనీషా 436, పూజా 429, ద్వితియ సంవత్సరం ఎంపిసి విభాగంలో కే. గీతశ్రీ 958, రమ్యశ్రీ 910, బైపిసి విభాగంలో భార్గవి 956, శృతి 933 సాధించారు. ప్రథమ సంవత్సరంలో 78శాతం, ద్వితియ సంవత్సరంలో 96శాతం ఫలితాలు సాధించగా ప్రథమ సంవత్సరంలో 78 మంది విద్యార్థులకు గాను 75 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితియ సంవత్సరంలో 78 మంది గాను 61మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు. అధ్యాపక బృందంతో కలిసి విద్యార్థులను అభినందించారు.

## తుర్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్‌లో బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు తమ మంచి ప్రతిభను కనబరిచినట్లు ప్రిన్సిపల్ మధు ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీలో మొదటి ర్యాంకు భూక్య హారిక 942/1000, రెండవ ర్యాంకు మెరుగు ప్రసన్న 935, సీఈజెడ్ రెండవ సంవత్సరంలో మొదటి ర్యాంకు తెల్లూరి శ్రీలత 854, రెండవ ర్యాంకు మల్లె బోయిన మణిపాల్ 762, ఎంఈసి రెండవ సంవత్సరం మొదటి ర్యాంకు జీవిలికపల్లి మేఘన 745, రెండవ ర్యాంకు దేగల అరవింద్ 657, బైపీసీ రెండవ సంవత్సరం మొదటి ర్యాంకు తేజావత్ లావణ్య 969,రెండవ ర్యాంకు మైత్రి 888,ఇంటర్ మొదటి సంవత్సరము బైపిసి ఫస్ట్ ర్యాంకు కోడూరి ఉష 458/470 రెండవ ర్యాంకు పి మాధురి 434/470 సీఈసీ మొదటి సంవత్సరం మొదటి ర్యాంకు వంకరి భార్గవ్ 451/500 రెండవ ర్యాంకు తెల్జురి మనీషా297, బైపీసీ మొదటి సంవత్సరంలో మొదటి ర్యాంకు సుంకురి మనీషా 399/440 రెండవ ర్యాంకు తాటికొండ చైతన్య 372 మార్కులు సాధించినట్లు తెలిపారు.మారుమూల ప్రాంతాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## వైష్ణవి కళాశాల ప్రభంజనం

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలోని వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.
రాష్ట్ర స్థాయిలో 1000/991మార్కులు ఎంపీసీ విభాగం నుండి అయేషా బేగం, బైపీసీ షిఫ బేగం 1000/986, సిఈసి విభాగం నుండి సిహెచ్ నవ్య శ్రీ 1000/968, ఎంఈసి విభాగం నుండి సిహెచ్ వరుణ్ చారి 1000/878, ముదటి సంవత్సరం నుండి ఎంపీసీ విభాగం నుండి సాయి కృతి 466/470 రాష్ట్ర 4వ ర్యాంక్, బైపీసీ మచ్చ భవ్య శ్రీ 436/440 మార్కులతో రాష్ట్ర 3వ ర్యాంక్, సిఈసి విభాగం నుండి సుమయ్య 485/500 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశం, కళాశాల అధ్యాపకులు బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్ పరీక్షల్లో ఎంజెపి బిసి విద్యార్థినిల ప్రతిభ

**ప్రజాపక్షం/మోటకొండూరు :** ఉత్తమ విద్యాభోధన, విద్యార్థుల ప్రతిభ వెరసి మూటకొండూరు మహాత్మా జ్యోతిబా పూలే బిసి రెసిడెన్షియల్ స్కూల్ అని ప్రిన్సిపాల్ అల్లని జ్యోతి అన్నారు.బుధవారం వెలువడిన ఇంటర్ పరీక్షా ఫలితాలలో మూటకొండూరు ఎంజెపి బిసి విద్యార్థినిలు అత్యంత ప్రతిభ కనబరిచారు..ఇంటర్ మొదటి సంవత్సరం లో బి హరిని 464/470,జె కావ్య 462/470,రెండవ సంవత్సరంలో డి అనూష 983/1000,జి బానురేఖ 981/1000,జి ఆకాంక్ష 975/1000 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకులో నిలిచారు. వీరితోపాటు మొదటి సంవత్సరంలో 73 మంది విద్యార్థులకు 67 మంది,రెండవ సంవత్సరంలో 73 మందికి గాను 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు.అత్యధిక మార్కులకు సహకరించిన విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపక బృందానికి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

## బిసి గురుకుల కళాశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

**ప్రజాపక్షం/నందికొండ :** రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా భోజనం, వసతి కల్పించి నాణ్యమైన విద్య అందజేస్తున్న నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రైవేటు కళాశాలలకు ఏమాత్రం తగ్గకుండా మంచి ఫలితాలు సాధించారు. ఈ గురుకుల కళాశాల ప్రభుత్వం కల్పించిన వసతులు, నాణ్యమైన విద్యను వినియోగించుకొని రాణించి విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. ప్రథమ సంవత్సరంలో 75 శాతం, ద్వితీయ సంవత్సరంలో 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ఎంపిసి విభాగంలో డి రేవంత్ 979 మార్కులతో, బైపిసి విభాగంలో డి.భాను ప్రకాష్ 953 మార్కులతో, ఎంఇసి విభాగంలో జి నవీన్ గౌడ్ 917 మార్కులతో,సిఈసి విభాగంలో ఎస్ అన్వేష్ 918 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు.